ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ

విశాలాంధ్ర - రాజోలు : గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలు పరిష్కరించాలని సీపీఐనేత దేవ రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేసారు. మంగళవారం మలికిపురం మండలం దిండి గ్రామంలో జరిగిన ఉపాధి హామీ కూలీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉండగా వలసకూలీల నివారణలో భాగంగా కమ్యునిస్టుపార్టీ పార్లమెంట్ సభ్యులు సాధించిన ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి 600 రూపాయలకు పెంచాలని, పనిదినాలను 200 రోజులకు పెంచాలని, వేతనాలు సక్రమంగా చెల్లించాలని, ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గెద్దం ప్రభాకరరావు, కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లి బుజ్జి బాబు, సిపిఐ మలికిపురం మండల కార్యదర్శి దేవ సురేష్ బాబు, బత్తుల రవిప్రసాద్ పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

బోడసకుర్రు వంతెన నిర్మాణ పనులు

పరిశీలించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా

విశాలాంధ్ర - అమలాపురం : పీఎంజిఎస్వై నిధులు రూ.9కోట్లతో అల్లవరం మండలం బోడసకుర్రు నుండి బెండమూర్లంక వరకు నిర్మిస్తున్న వంతెన, రోడ్ నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లా పరిశీలించారు. రికార్డు స్థాయిలో కేవలం 25 రోజుల్లో వంతెన నిర్మాణం పూర్తిచేసిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులను అభినందించారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పైపులు వల్ల రైతులకు నీరు ఇబ్బంది ఉందా అని పరిశీలించారు. బోడ సకుర్రు సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి, పల్లిపాలెం ప్రజలకు యీ తాత్కాలిక వంతెన చాలా అవసరం అని కలెక్టర్‌కు తెలిపారు. ఈఈకె చంటిబాబు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, డిఈఈ ప్రాజెక్ట్ అన్యంరాంబాబు, అల్లవరం ఎంపీడీవో కృష్ణమోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

స్పెషల్ టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - కొత్తపేట : ఏపీలో ఖాళీగా ఉన్న స్పెషల్ టీచర్ పోస్టులు భర్తీ చేయాలని నిరుద్యోగ ఉపాధ్యాయ వేదిక రాష్ట్ర కన్వీనర్ మెర్ల నాగ సత్యనారాయణ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. వెలగపూడి అమరావతిలో మంత్రిగా బాధ్యతల స్వీకరించిన సందర్భంగా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియచేసారు. కేబినెట్‌లో ఆమోదించిన 16,347 టీచర్ పోస్టు భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ విధి విధానాల ఫైల్ పై విద్యా శాఖ మంత్రి మొదటి సంతకం చేయడంపై విద్యార్థి, యువజన, నిరుద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సభ్యుల నుండి లోకేశ్‌కు అభినందనలు తెలిపారు. ఏపీలో ఖాళీగా ఉన్న 6,800 స్పెషల్ టీచర్ పోస్టు భర్తీ కోరుతూ విద్యా శాఖ మంత్రి లోకేశ్‌కి వినతిపత్రం సమర్పించారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - కొవ్వూరు : నియోజవర్గంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయని కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంక టేశ్వరరావు అన్నారు. మంగళవారం కొవ్వూరు ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవ ర్గములోని ప్రజా ప్రతినిధులు, అధికారులతో అభివృద్ధి కార్య క్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా పరిపాలనలో పార్టీ ల కతీతంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలసి మెలసి పని చేస్తూ అభివృద్ధికి పాటుపడాలని తెలిపా రు. ఎంపీపీ, కాకర్ల నారాయు డు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రావు పాల్గొని ప్రజా ప్రతినిధు లను, అధికారులను పరిచయం చేసుకుంటూ ప్రజల సమస్యల సాధనపై దిశానిర్దేశం చేశారు. ఆయా శాఖాధికారులు నిర్వర్తిస్తున్న పనులను, వాటి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ బొంత వెంకటలక్ష్మి, ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ, టూమాన్ కమిటీ సభ్యులు కంట మని రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయుడు చౌదరి, సూరపనేని చిన్ని, రామారావు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

కొద్దిపాటి మెళకువలతో అధిక దిగుబడులు

ఏరువాక జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.వి.నరసింహ రావు

విశాలాంధ్ర - రాజానగరం, అనపర్తి : సార్వాలో(ఖరీఫ్) అతి ముఖ్యమైన వరి పంటలో కొద్దిపాటి మెళకువలు తీసుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక తూర్పు గోదావరి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహరావు పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని అనపర్తి గ్రామంలో అనపర్తి వ్యవసాయ శాఖ డివిజన్ ఎడిఎ డివి కృష్ణ అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరువాక తూర్పు గోదావరి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహరావు మాట్లాడుతూ వరి పంటలో శాస్త్రీయ వ్యవసాయ విధానాలను అవగాహన చేసుకొని, కొద్దిపాటి మెళకువలను ఆచరిస్తే, సార్వా వరి సాగులో నాణ్యమయిన దిగుబడులు సాధించవచ్చన్నారు. .విత్తన శుద్ధి చేయడం ద్వారా పంటకు వ్యాపించే తెగుళ్ళు నివారించవచ్చనీ చెప్పారు. ఏరువాక శాస్త్రవేత్తలు డాక్టర్ పి.అమ్మజి వరిలో కలుపు నివారణపై, డాక్టర్ హేమ జ్యోతి వరిలో రకాలు, మార్కెటింగ్, లాభదాయక పంటల గురించి అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ ఎడిఎ డి.వి.కృష్ణ పచ్చరొట్ట ఎరువుల వినియోగం, బీడు భూముల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు.ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు కల్పించిన ఖరీఫ్ వరిసాగు అవగాహన' పై అధికారులు, రైతులు శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డివిజన్ ఎడిఎ డి.వి.కృష్ణ,ఏరువాక కేంద్రం శాస్త్ర వేత్తలు డాక్టర్ పి. అమ్మజీ, డాక్టర్ ఎస్.హే మజ్యోతి,వ్యవసాయ శాఖాధికారులు సురేష్, శామ్యూల్, ఎఎఎలు, వి.హెచ్ పాలు రైతులు పాల్గొన్నారు.

అధునిక సాంకేతికతతో వ్యవసాయం మరింత లాభదాయకం

- ఐసి ఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా యు ఎస్ గౌతమ్ వెల్లడి

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం : పెద్దఎత్తున యువతను వ్యవసాయ రంగం వైపు మళ్లించేందుకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన్ని అందించడానికి కసరత్తు చేస్తున్నట్లు ఐసి ఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా యు ఎస్ గౌతమ్ చెప్పారు. ఇప్పటికే వచ్చిన ఆధునిక సాంకేతిక మార్పులతో లాభదాయకంగా వ్యవసాయ రంగం ఉండడంతో సాఫ్ట్ వేర్ నిపుణులు, గ్రాడుయేట్స్ కూడా వ్యవసాయ రంగంవైపు అడుగులు వేస్తున్నారని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి పరిధిగా గల కృషి విజ్ఞాన కేంద్రాలు (కెవికె) జోన్ 10వార్షిక జోనల్ సమీక్ష వర్క్ షాప్ స్థానిక సిటీ ఆర్ ఐ లో మంగళవారం ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈ వర్క్ షాప్ కి హాజరైన డా . గౌతమ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎక్కువమంది యువతను వ్యవసాయ రంగంవైపు ఆకర్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో 731కెవికె లు ఉన్నాయని, వీటికి కేంద్రం నుంచి వచ్చే నిధులను ఆధారం చేసుకుని వీటి ద్వారా ఎప్పటికప్పుడు నూతన పరిశోధనలు, మార్కెటింగ్, సాంకేతిక పరిజ్ఞానం, మేలైన వంగడాలు అందించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఐసి ఏఆర్- సిటి ఆర్ ఐ డైరెక్టర్ డా ఎం శేష మాధవ్, ఐసి ఏఆర్ డైరెక్టర్ డా షేక్ ఎన్ మీరా సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి టాస్క్‌ఫోర్స్ కమిటీ

- అర్జీలపై ప్రతి వారం సమీక్ష
- కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లాస్థాయిలో ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వ్యవస్థ(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) పై సంబంధిత శాఖ అధికా రులతో సమావేశం నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చి న అర్జీల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సక్రమ నిర్వహణకు తీసుకో వాల్సిన చర్యలు, టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు వంటి అంశాలపై ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ డీఆర్డీఏ, సీపీవో, మెప్మా, డీపీఎం డిజాస్టర్ మేనేజ్మెంట్, కెఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు, ఉపాధి శిక్షణ తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయిలో ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నమోదైన అర్జీల పరిష్కారానికి ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ముందు వివిధ శాఖల వారీగా నమోదైన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సమీక్ష నిర్వహించనున్నట్టు కలెక్టర్ అధికారులకు తెలిపారు. సమావేశంలో సీపీవో పీ త్రినాథ్, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, మెప్మా పీడీ బి ప్రియంవద, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి జి శ్రీనివాసరావు, డీపీఎం రిజిస్టర్ మేనేజ్మెంట్ లావణ్య, కాకినాడ డీఎల్డీవో పీ నారాయణమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే జ్యోతుల భేటీ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం తాళ్లూరులోని పుష్కర కాల్వకు అనుసంధానంగా ఉన్న తాళ్లూరు లిఫ్టును ఇరిగేషన్ అధికారులు, వై జగదీష్, సిహెచ్ రామలక్ష్మి పుష్కర నిర్మాణంలో భాగస్వాములైన మెగా కంపెనీ పిఎం మురళి రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తాళ్లూరు లిఫ్ట్ అద్వానంగా తయారవ్వడానికి కారణం గత ప్రభుత్వామేనని, కొన్ని సంవత్సరాలుగా దానిపై హెచ్చరికలు జారీ చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని దీనిపై ఎమ్మెల్యేగా పరిశీలించడానికి వచ్చానని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న సిఎస్ పైపుల స్థానంలో ఎమ్మెస్ పైపులు వేసి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడానికి 49 కోట్లు అవసరం అవుతాయని కానీ ప్రభుత్వం ఇప్పుడే ఏర్పడడం నిధులు సమకూర్చడానికి ఇంకా టైం ఉండటంతో సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో నిధులు సమకూర్చుకుని పని పూర్తి చేస్తానని అప్పటివరకు రైతులు తమ బోర్లు, చెరువులు వర్షాధారం మీద పండించుకునే రైతులు తప్ప పుష్కర లిఫ్ట్ పై ఆధారపడి పంటలు వేసుకునేవారు దీనిపై ఆధారపడవద్దని తెలియజేశారు. అదేవిధంగా మురారి, సింగరం పాలెం, కే గోపాలపురం, గండేపల్లి తదితర గ్రామాలలో నీరు అందించేందుకు 25 కోట్లతో గండేపల్లి వద్ద పుష్కరకు కొత్త లిఫ్ట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మల్లవరం గోవిందపురం గ్రామాలకు 139 కోట్ల రూపాయలతో నిధులు శాంక్షన్ చేయడం పనులు ప్రారంభిస్తే గత ప్రభుత్వం దానిని నిధి గురించినని మళ్లీ మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నరేంద్ర పట్నం, మావిడాడ, ఇర్రిపాక గ్రామాల్లో ఐదు కోట్లతో పురుషోత్తపట్నం ఎత్తి పోతల పదకం నుండి పైపులు ద్వారా నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, సుంకవిల్లి రాజు, రైతులు పాల్గొన్నారు.

నిత్య చైతన్యాన్ని నింపుకున్న కవిశిఖరం ఆచార్య ఎన్ గోపి

విశాలాంధ్ర - అమలాపురం : జీవితంలోనూ కవిత్వంలోనూ నిజాయితీని నిత్య చైతన్యాన్ని నింపుకున్న కవిశిఖరం, అక్షరాలతో కాలాన్ని పరుగులు పెట్టించగల కవి ఆచార్య ఎన్ గోపి అని అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సంస్థ శ్రీ శ్రీ కళావేదిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల తెలుగు అధ్యాపకుల సంఘం గౌరవ ఉపాధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నల్లా నరసింహమూర్తి అన్నారు. మంగళవారం అమలాపురం గాంధీ బజార్‌లోని ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం హాల్లో శ్రీశ్రీ కళావేదిక జిల్లా శాఖ, కోనసీమ రచయితలసంఘం, నానీల వేదిక సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఎన్ గోపి 75 జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన సాహిత్య సభలో నరసింహమూర్తి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఆచార్య ఎన్ గోపి ఐదు దశాబ్దాలుగా తెలుగు పాఠకుల గుండెల్లోకి కొత్త కొత్త భావాలతో నడిచిపోతున్న కవి అని ఆయన అన్నారు. కోనసీమ రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ కవి బీవీవి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో నానీలు సృష్టికర్తగా తనదైన ముద్రను వేసుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను కళాకారుడు లవకుశ చిత్రంలో కుశుడు పాత్రధారి ఉయ్యూరు నాగ సుబ్రహ్మణ్యం, శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాకే బాలార్జున సత్యనారాయణ అందజేశారు. కవి సమ్మేళనంలో నల్లా నరసింహ మూర్తి, బివివి సత్యనారాయణ, బాలార్జున సత్యనారాయణ, కడలి సత్య నారాయణ, ముత్యాల శరత్ బాబు, దొడ్డి సత్య వేణి కవితా గానం చేశా రు. కార్యక్రమంలో ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయాధికారి జివిఆర్ ఎస్ హెచ్‌కే వర్మ, గ్రంథాలయ సహాయకులు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు విద్యుత్ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో మూడు సబ్ స్టేషన్ ఉన్నాయని మరో సబ్ స్టేషన్ అత్యవసరం అని డిఈ రవి కుమార్ వివరించారు. తక్షణమే 40 సెంట్స్ స్థలం గుర్తించాలని వెంటనే మాంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. అదే విధంగా అల్లవరం, అమలాపురం, ఉప్పలగుప్తం మండలాల్లో వాల్టేజ్ పై పూర్తి వివరాలు ఇస్తే అక్కడకూడా సబ్ స్టేషన్‌లు నిర్మిస్తామని ఎమ్మెల్యే అన్నారు. నాలుగు సబ్ స్టేషన్స్ నిర్మాణానికి అంచనాలు తయారు చేయమని ఆదేశాలు జారిచేసారు. ఆక్వా సర్వీస్ తదితర వివరాలను సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశిం చారు. ఏడి ఈజి అన్నవరం, ముమ్మిడివరం ఏడిఈ వీర భద్రరావు పాల్గొన్నారు.

నూతన డీజీపీని కలసిన ఎమ్మెల్యే పంతం

విశాలాంధ్ర - కాకినాడ : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ రూరల్ నియోజక వర్గం నుండి జనసేన పార్టీ తరఫున 72 వేలకు పైగా ఓట్లు మెజారిటీతో విజయం సాధించిన పంతం వెంకటేశ్వరరావు నానాజీ మంగళవారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన ద్వారక తిరుమల రావుని రాష్ట్ర పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పిల్లా రాయర్ స్వామికి లక్ష గరిక పూజ

విశాలాంధ్ర - యానాం : యానాం పట్టణంలో వేంచేసిన శ్రీ పిల్లా రాయ స్వామి వారికి కృష్ణాంగారక చతుర్థి, సంకష్టచతుర్థిని పురస్కరించుకుని భక్తులచే లక్షగరికపూజ, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, 108 లీటర్ల ఆవుపాలు, విశేష ద్రవ్యములచే ఆలయ అర్చకులు మానేపల్లి వీరభద్రశర్మ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

డయేరియా నివారణకు చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలో డయేరియా (అతిసార) కేసుల వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ ఇమానూష్ శుక్ల ఆదేశించారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అతిసార కేసులు వ్యాప్తి అరికట్టేందుకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ (స్ట్రాటజీ-మానిటరింగ్ మెకానిజం ద్వారా సూక్ష్మ ప్రణాళికలు రూపొందించి నివార ణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పై దృష్టి సాధిస్తూ,తాగునీటి వనరుల్లో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏడిఏ కాకి నాగేశ్వరరావు, తాసిల్దార్ డివిఎన్ అనిల్ కుమార్, ఎంపీడీవో మేరీ రోజ్, పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ డి సువర్చల, డాక్టర్ పి భవాని శంకర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలు

విశాలాంధ్ర - ఆత్రేయ పురం : మండలలోని ఆత్రేయ పురం గ్రామంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను ఆత్రేయపురం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముదునూరి వెంకట రాజు(గబ్బర్ సింగ్), సెక్రెటరీ కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంలో ఆదర్శవంతమైన పాలన

హోం మంత్రి అనిత

విశాలాంధ్ర - కాకినాడ : టీడీపీ ప్రభుత్వం ఆదర్శవంతమైన పాలనను అందిస్తుందని, ఎవ్వరు కూడా ప్రలోబాలకు లొంగవద్దని ఏ రకమైన సమస్యలు ఉన్నా నేరుగా కలిసి తనని సంప్రదిం చవచ్చు అని, ప్రతి మండల కార్యాలయాలు, కాలేజీల వద్ద పిర్యాదుల పెట్టె ఏర్పాటు చేస్తామని రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత పాయకరావు పేట నియోజకవర్గం పంచా యతీరాజ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్‌లో తెలియ జేసారు. ఈ సందర్భంగా తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి, పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డా చప్పిడి వెంకటేశ్వరరావు మంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో కీలకపదవి అధిరోహించినందున శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టి బాబు, కాశీ నాయుడు, లింగం నాయుడు, జానకి వెంకటేశ్వరరావు నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ఐదు ఫైళ్లకు మంత్రివర్గ ఆమోదం హర్షణీయం

టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు మల్లిఖార్జున



విశాలాంధ్ర - రాజానగరం : ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి కేబినెట్ సమావేశంలో ఐదు ఫైళ్లకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలపడం హర్షణీయమని టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు వంక మల్లిఖార్జున స్వామి (మల్లిబాబు) అన్నారు. మండలంలోని దివాన్ చెరువు గ్రామా నికి చెందిన మండల పూర్వపు వైస్ ఎంపీపీ వంక మల్లిఖార్జున స్వామి విశాలాంధ్రతో మంగళవారం చరవాణిలో మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తొలి కేబినేట్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతకాలు చేసి ప్రవేశపెట్టిన మెగా డీఎస్సీ,ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు,స్కిల్ సెన్సెస్, అన్న క్యాంటీన్ల పెంపు పై మంత్రివర్గం ఆమోదం తెలపడం సంతోషకరమన్నారు. అలాగే చంద్ర బాబు ఐదో సంతకం అయిన నైపుణ్యాల గణన చేపట్టేం దుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని, విజయవాడలో ఉన్న ఎన్టీఆర్ హెల్త్ యూని వర్సిటీనీ గత ప్రభుత్వంలో వైఎస్సార్ హెల్త్‌వర్సిటీగా పేరు మార్చడంతో ఆ పేరును తిరిగి ఎన్టీఆర్‌గా మార్చాలని నిర్ణయించారన్నారు. మరోవైపు రాష్ట్రం లో వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలు, శాఖలు నిర్వీర్యం అయ్యాయని భావిస్తున్న ప్రభుత్వం ముందుగా ఏడు ప్రధాన శాఖలపై శ్వేత పత్రాలు విడుదల చేయాలని కేబినెట్లో తీసుకున్న నిర్ణయం చారిత్రా త్మకమన్నారు.చంద్రబాబు సారథ్యలో వెనుకబడిన కులాలకు అన్ని విధాల చేయూతనిస్తారని తెలిపారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన మల్లాడి

విశాలాంధ్ర - యానాం : నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులను పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానిక గోపాల్ నగర్‌లోని ఆయుష్ ఆసుపత్రి నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు భూములు బదలాయింపు తదితర అంశాలపై అధికారులతో కలిసి పరిశీలించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యానాం పరిపాలనాధికారి మునిస్వామి, ప్రజా పనుల శాఖ, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రకటన

కీ.శే. విత్తనాల నారాయణమూర్తి (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, డోర్. నెం. 4-39, తిమ్మాపురం, కాట్రేనికోన గ్రామ కాపురస్తులు (లేటు) విత్తనాల వీరంశెట్టి గారి భార్య కృష్ణవేణి వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా మావ గారైన విత్తనాల నారాయణమూర్తి, తండ్రి పద్దయ్య, తిమ్మాపురం, కాట్రేనికోన గ్రామంలో మా ఇంటి దగ్గర ది. 09-09-2019 సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 10 రోజులలో తెలియజేయగలరు.

విత్తనాల కృష్ణవేణి, భర్త వీరంశెట్టి (లేటు)
డోర్.నెం. 4-39, కాట్రేనికోన గ్రామం
కాట్రేనికోన మండలం, సెల్ : 8125626354

ప్రకటన

కీ.శే. కర్రి స్వామి (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, డోర్. నెం. 1-27, బలుసుతిప్ప, బ్రహ్మసమేధ్యం గ్రామ కాపురస్తులు కర్రి స్వామి గారి కుమారుడు కర్రి మేరిబాబు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తండ్రి కర్రి స్వామి, తండ్రి నరసింహమూర్తి గారు బలుసుతిప్ప, బ్రహ్మసమేధ్యం గ్రామంలో మా ఇంటి దగ్గర ది. 20-01-1998 సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 10 రోజులలో తెలియజేయగలరు.

కర్రి మేరిబాబు
డోర్.నెం. 1-27, బ్రహ్మసమేధ్యం,
కాట్రేనికోన మండలం, సెల్ : 9666027229

విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఎస్ఐ పరదేశికి ఎస్పీ ప్రశంశా పత్రం అందజేత

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం. సాధారణ ఎన్నికలు-2024 ప్రక్రియ స్వేచ్ఛాయుతంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించిన జిల్లా పోలీసు అధికారులను ఆదివారం జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ అభినందించారు. అందులో భాగంగానే అంగర ఎస్ఐ అందే పరదేసి ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జిల్లా పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది తమ విధులను జవాబుదారి తనంతో, బాధ్యతగా, చిత్త శుద్ధితో చేపట్టి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినందుకు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, స్థానికులు పలువురు అభినందనలు తెలియజేశారు.

హరిప్రియకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - గండేపల్లి : సూరంపాలెంలోని ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ విద్యార్థిని కోతుర్తి హరి ప్రియా గాయత్రి, భారత ప్రభుత్వ సెంట్రల్ యూనివర్శిటీ అయిన ఐఎంయు (ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ)లో అర్హత సాధించింది. ఆమె ఆల్ ఇండియా ర్యాంక్ 326. ఎంబిఏ- ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్, లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్‌లో సీటు సంపాదించింది. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల అధినేత డా ఎన్ శేషారెడ్డి, ఆదిత్య డిగ్రీ కాలేజీల సెక్రటరీ, డా ఎన్ సుగుణారెడ్డి, ప్రిన్సిపాల్ డా సంజయ్ కుమార్, వైస్-ప్రిన్సిపల్, విజ య భార్గవి, విభాగాధిపతి ఎం గోవర్ధన్ రెడ్డి హరి ప్రియా గాయత్రిని అభినందించారు.

గ్రామాల్లో తాగునీటి క్లోరినేషన్ పరీక్షలు

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని రామవరం, మామిడాడ, మన్యంవారి పాలెం, గోవిందపురం గ్రామాల్లో మంగళవారం తాగు నీటి క్లోరినేషన్ పరీక్షలు నిర్వహించారు. ఎంపిడిఓ వసంత్ కుమార్, అర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాంజీ గ్రామాలకు వెళ్ళి త్రాగునీటి వాటర్ ట్యాంక్‌ల్లోని నీటి శాంపిల్స్ తీసుకుని క్లోరి నేషన్ శాతాన్ని పరిశీలించారు. క్లోరినేషన్ తక్కువ వస్తె బ్లీచింగ్ కలిపించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : యానం నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం తరలిస్తున్న వ్యక్తిని ముమ్మిడివరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అన్నం పల్లి టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మామిడి కుదురుకు చెందిన ప్రేమ్ రాజ్ బ్యాగులో 9 మద్యం సీసాలో తరలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచమనీ తెలిపారు.

'నేను బడికి పోతా' ర్యాలీ

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రభుత్వం బాలల భవిష్యత్తు కోసం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మండలలోని కంద్రికపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక అంగన్వాడీల ఆధ్వర్యంలో మంగళ వారం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. బడి బయట పిల్లలందరినీ బడిలో చేర్పించాలని, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ఆప్రాంత మంతా ర్యాలీ నినాదాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు, స్థానిక ప్రధానోపాధ్యా యులు అద్దరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో సీతానగరం గ్రామంలో పువ్వాడ సత్యమాంబ మోమో రియెల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేడు మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మంగళవారం అవగాహనా కార్యక్రమం ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల ఇంచార్జి హెచ్ ఎమ్‌కె సతీష్‌బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ ఎస్ ఎస్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే ఆరోగ్య, మానసిక సమస్యలు పై వివరంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రమేష్ బాబు, సుధాకర్, సురేష్ కుమార్, ఉపాధ్యాయులు శంకర్ రావు, సింహాద్రి, బ్రహ్మాజీ, తమ్మయ్య , వైద్య ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్సిల్ బహిరంగ వేలాన్ని సద్వినియోగించుకోవాలి

అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్(కమర్షియల్) కె.మాధవ్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తూర్పు గోదావరి రీజియన్ పరిధిలోనీ రాజమహేంద్రవరం పార్సిల్ ఆఫీస్ నందు అన్ క్లైమెడ్, అన్ ఐడెంటిఫైడ్ పార్సిల్ బహిరంగ వేలం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామని ఆసక్తి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్(కమర్షియల్) కె.మాధవ్ పేర్కొన్నారు.స్థానిక విలేకరులకు పత్రిక ప్రకటనను మంగళవారం విడుదల చేశారు. ఆయన మాట్లాడుతు రాజమహేంద్రవరంలోని పార్సిల్ ఆఫీస్ నందులో ఈ నెల 28న ఉదయం 10:30 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న వారు వేలంపాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: జగనన్న విదేశీ విద్య పథకం పేరును యధావిధిగా డాక్టర్ అంబేద్కర్ విదేశీ విద్య అని నామకరణం చేయడం హర్షనీయమని నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన ఎస్సీసెల్ నాయకులు హర్షం వెలిబుచ్చారు. మంగళవారం మండలంలోని వేలివెన్ను మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఇంటి వద్ద ఆయనకు నిడదవోలు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళిత నాయకులు, అభిమానులు శాలువా కప్పి, సత్కరించారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

అన్నదాన ట్రస్ట్‌కి విరాళం

విశాలాంధ్ర - ఐ. పోలవరం : నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కి భక్తురాలు సోమవారం రాత్రి విరాళం అందించారు. అమలాపురం చెందిన చెక్క శ్రీలక్ష్మి రు.10,000/ (పది వేలు) ఆలయ పర్యవేక్షణ అధికారి బి వీరభద్ర రావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ అభినందించారు. కార్య నిర్వాహణాధికారి మాట్లాడుతూ" శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్"కి 80 జి వర్తింపు ఉన్నందున విరివిగా విరాళాలు అందించాలని ఏదేని గుర్తింపు కార్డ్ చూపించి అన్న దాన విరాళంలో పాల్గొనాలని అధికారులు సూచించారు. తొలుత వీరికి అర్చకులు బ్రహ్మశ్రీ ఉండి దత్తు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్శనం అందించి అనంతరం ఆలయ మర్యాదలతో శేష వస్త్రం, స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందజేసి సత్కరించారు. నిత్యం స్వామి వారి ఆలయంలో రాత్రి కల్యాణానికి విచ్చేసే భక్తులకు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదాన పథకాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ భక్తులు నిత్యాన్నదానంలో పాల్గొంటూ ఉంటారు. స్వామి వారికి సమర్పించే కానుకలు, మొక్కుబడులు, అలాగే నిత్యాన్నదాన విరాళాలు, పరోక్ష సేవలు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం ఉందని దేవాదాయశాఖ అధికారిక వెబ్సైట్ www. sriveeres waraswamytemple.com, apte mple. ap.gov.in ద్వారా స్వామి వారి ఆలయాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు.

పారిశ్రామిక సందర్శనలో ఆదిత్య విద్యార్థులు

విశాలాంధ్ర - గండేపల్లి : సూరంపాలెంలోని ఆదిత్య డిగ్రీ, పిజి కళాశాల, ఫోరెన్సిక్ విద్యార్థులు రెండు రోజులపాటు రామదాస్ పేపర్ బోర్డ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సందర్శించారు. ఈ విద్యా క్షేత్ర సందర్శన ఒక ప్రముఖ పేపర్ మిల్లు యొక్క క్లిష్టమైన కార్యకలాపాలపై సమగ్ర అంతర్దృష్టిని పొందే ప్రాథమిక లక్ష్యంతో ప్రణాళిక చేయబడింది. కాగితపు ఉత్పత్తిలో చేరి ఉన్న అధునాతన తయారీ ప్రక్రియల గురించి విద్యార్థులకు వాస్తవ అవగాహనను అందించడం ఈ పర్యటన లక్ష్యం. వారు పరిశ్రమ నిపుణులతో చర్చలు జరిపారు, ఉత్పాదక ప్రక్రియల ప్రత్యక్ష ప్రదర్శనలను గమనించారు. మిల్లుచే అమలు చేయబడిన పర్యావరణ సుస్థిరత పద్ధతులను పరిశోధించారు. ఈ సందర్శన కాగితం తయారీ కార్యకలాపాలు మరియు దాని ఫోరెన్సిక్ చిక్కులు రెండింటిపై వారి అవగాహ నను గణనీయంగా మెరుగుపరుస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ చవాన్ తెలిపారు.

గుమ్మిలేరులో వృద్ధుడికి సైకిల్ వితరణ

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు చేతుల మీదుగా ఒక వృద్ధుడికి సైకిల్ వితరణ చేశారు. ఆ వృద్ధుడు గత కొంతకాలంగా గ్రామానికి పరిసర ప్రాంతాల్లో కాలినడకన సంచారిస్తూ పొట్టకూటి కోసం కొబ్బరి చీపుర్లు విక్రయిస్తూ జీవనం సాగించే వారు. అయితే విషయం తెలుసుకుని చూసి చలించిన సర్పంచ్ రాంబాబు తన సొంత నిధులతో నూతన సైకిల్‌ను ఆ వృద్ధుడికి బహుకరించి వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ మేరకు సర్పంచును గ్రామంలో పలువురు అభినందించారు.

పెంపుడు జంతువులపై అవగాహన

విశాలాంధ్ర - ఆలమూరు : జంతువులకు సైతం హక్కులుంటాయని, విద్యార్థులు ఈ అంశంపై అవగాహన పెంచుకోవాలని ఆలమూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్ అనిత వ్యాఖ్యానించారు. మండల కేంద్రమైన ఆలమూరులోని బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల, పెనికేరు గుమ్మిలేరు పాఠశాలల్లో విద్యార్థులకు మంగళ వారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జంతువులని హింసిస్తే చట్ట ప్రకారం తీసుకునే చర్యలు, పెంపుడు జంతువుల పట్ల వ్యవహరించాల్సిన తీరు, సకాలంలో వ్యాక్సినేషన్ తదితర అంశాలపై విద్యార్థులకు పశువైద్యులు అవగాహన కల్పించారు.

న్యాక్ కమిటీ పర్యటనకు అందరూ సహకరించండి

విశాలాంధ్ర - సీతానగరం: న్యాక్ కమిటీ పర్యటనకు అందరూ సహకరించి విజయవంతం చేయాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి చిట్టి బాబు అన్నారు. మండలంలో సీతానగరం గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత కొన్ని దశాబ్దలుగా ఏటిపట్టు గ్రామాల విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. అయితే ఈ కళాశాల ఇంకా మెరుగు పరిచే విధంగా ఉన్నత విద్యా మండలి నుండి జూన్ 27,28వ తేదీల్లో న్యాక్ కమిటీ ఈ కళాశాల గ్రేడ్ ను నిర్ణయించడానికి రెండు రోజులు పాటు కళాశాలలో పర్యటించ నుంది అని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ న్యాక్ కమిటీ రెండు రోజు కళాశాలలో పర్యటించి సౌకర్యాలు, సదుపాయాలు పరిశీలించి కళాశాలకు గ్రేడ్ నిర్ణయిస్తారు అని అన్నారు. దీనిలో భాగంగానే కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న, పూర్వ విద్యార్థులతో, విద్యార్దులు తల్లిదండ్రులలో సమావేశం అవుతారు అని అన్నారు. కావున జూన్ 27వ తేదీన విద్యార్దులు, విద్యార్థులు తల్లిదండ్రులు కళాశాలకు వచ్చి నెక్ కమిటీ విజయవంతం చేయాలని కోరారు.

కిలో రూ.352 పలికిన పొగాకు ధర

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం జరిగిన వేలంలో ఎంఎల్ఎస్ పొగాకు కిలో 352 రూపాయలు రేటు పలికింది ఎన్ఎల్ఎస్ పొగాకు చరిత్రలో భారత దేశంలోనే అత్యధిక రేటు పెరిగింది. భారతదేశంలో ఎన్ ఎల్ ఎస్ ఎస్ బి ఎస్ సి బి ఎస్ ఎస్ ఎస్ ఎల్ కర్ణాటకలో పొగాకు ఉన్న అత్యధికంగా ఆంధ్రప్రదేశ్లో ఉత్తరాంధ్ర తేలిక నెలలో పండించే ముఖ్యంగా పశ్చిమగోదావరి ఖమ్మం తూర్పుగోదావరి జిల్లాలో పండించే ఎన్ఎల్ఎస్ పొగాకు కిలో 352 రూపాయలు రేటు పలకటం రైతు వర్గాల్లో సంతోషం వెల్లటవుతుంది. ఒకప్పుడు చిట్టడివితో నిండి ఉన్న గోపాలపురం దేవరపల్లి కొయ్యల గూడెం జంగారెడ్డిగూడెం టీ నర్సాపురం కామవరపుకోట వినాయకపురం తాడువాయి వంటి గ్రామాలలో వర్జినియ పొగాకు 1965 ప్రాంతంలో ఈ ప్రాంతాలలో రైతులు ప్రయోగాత్మకంగా ఎన్ఎల్ఎస్ పొగాకును పండించటం ప్రారంభించారు కాలక్రమంగా 1985 నుండి ఎన్ ఎల్ ఎస్ ఏరియాలో పొగాకు ఉత్పత్తి గణనీయంగా పెరిగింది ప్రస్తుతం 2024 సంవత్సరంలో ఎన్ఎల్ఎస్ ఏరియాలో పండించే పొగాకుకు మంచి రేటు పలికింది దీంతో రైతులకు పొగాకు పంటపై మరింత ఉత్సాహం ఏర్పడుతుంది. ఒకప్పుడు పొగాకు పంట గిట్టుబాటు కాదని ఉద్దేశంతో కొబ్బరి పామాయిల్ జీడిమామిడి పంటలు వేయటం రైతులు ప్రారంభించారు. గత రెండు సంవత్సరాల నుండి పొగాకు రేటు గణనీయంగా పెరగటం వలన మళ్ళీ రైతులు మామిడి జీడి మామిడి పండ్లను తీసివేస్తున్నారు. పొగాకు పొలం కవులు రేటు కూడా పెరుగుతుంది ఎమ్మెల్యే దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం జరిగిన వేలంలో ఎంఎల్ఎస్ పొగాకు కిలో 352 రూపాయలు రేటు పలికింది. ఎన్ఎల్ఎస్ పొగాకు చరిత్రలో భారతదేశంలోనే అత్యధిక రేటు పెరిగింది. భారతదేశంలో ఎన్ ఎల్ ఎస్ ఎస్ బి ఎస్ సి బి ఎస్ ఎస్ ఎస్ ఎల్ కర్ణాటకలో పొగాకు ఉన్న అత్యధికంగా ఆంధ్రప్రదేశ్లో ఉత్తరాంధ్ర తేలిక నెలలో పండించే ముఖ్యంగా పశ్చిమగోదావరి ఖమ్మం తూర్పుగోదావరి జిల్లాలో పండించే ఎన్ఎల్ఎస్ పొగాకు కిలో 352 రూపాయలు రేటు పలకటం రైతు వర్గాల్లో సంతోషం వెల్లటవుతుంది . ఒకప్పుడు చిట్టడివి తో నిండి ఉన్న గోపాలపురం దేవరపల్లి కొయ్యలగూడెం జంగారెడ్డిగూడెం టీ నర్సాపురం కామవరపుకోట వినాయకపురం తాడువాయి వంటి గ్రామాలలో వర్జినియ పొగాకు 1965 ప్రాంతంలో ఈ ప్రాంతాలలో రైతులు ప్రయోగాత్మకంగా ఎన్ఎల్ఎస్ పొగాకును పండించటం ప్రారంభించారు . కాలక్రమంగా 1985 నుండి ఎన్ ఎల్ ఎస్ ఏరియాలో పొగాకు ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం 2024 సంవత్సరంలో ఎన్ఎల్ఎస్ ఏరియాలో పండించే పొగాకుకు మంచి రేటు పలికింది దీంతో రైతులకు పొగాకు పంటపై మరింత ఉత్సాహం ఏర్పడుతుంది. ఒకప్పుడు పొగాకు పంట గిట్టుబాటు కాదని ఉద్దేశంతో కొబ్బరి పామాయిల్ జీడిమామిడి పంటలు వేయటం రైతులు ప్రారంభించారు .

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - కొవ్వూరు : వర్షాకాలం కావడంతో గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్యేగా బాధ్య తలు తీసుకున్న సంద ర్భంగా తొలిసారి స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్య క్రమానికి ఎంపీపీ కాకర్ల నారాయుడు అధ్య క్షత వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే కాకి నాడ వంటి పట్టణాల్లో డయేరియా వ్యాప్తి చెం దిందని అటువంటి పరిస్థితి గ్రామాల్లో తలెత్త కుండా చూడాలని ఆదేశించారు అదేవిధంగా తాగునీరు వీధిలైట్ల నిర్వహణ పై దృష్టి సారిం చాలన్నారు. నిధులకు ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టూమెన్ సభ్యులుజొన్నలగడ్డ చౌదరి కంటమణి రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభంకానున్న 'మెడ్ యునైటెడ్ క్లినిక్ '

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆల్టైమ్ క్షత్రియ లెజెండ్, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం కులపతి, చైతన్య గ్రూప్ ఛైర్మన్, నిత్య చైతన్యశీలి, కెవివి సత్యనారాయణరాజు ఆశీస్సులతో కిమ్స్ అమలాపురం ఎండి కలిదిండి రవి వర్మ సారధ్యంలో "మెడ్ యునైటెడ్ క్లినిక్ "ఆత్రేయపురంలో త్వరలో ప్రారంభం. అందుబాటులో ఉండే సేవలు ప్రతి రోజు ఒక సూపర్ స్పెషాలిటీ డాక్టర్, టెస్టింగ్ లాబ్, 20% డిస్కౌంట్ మెడికల్ షాపు, ఇసిజీ, 2డి ఎకో వరకు "ప్రివెంటేషన్ ఇస్ బెటర్ దన్ క్యూర్" అనే సూత్రంనకు అనుగుణంగా గ్రామీణ వైద్యరంగంలో మెడ్ యునైటెడ్ ఒక ఆదర్శవంతమైన ఫలితాలు అందించాలని ప్రగాఢంగా కోరుకుంటు గాదిరాజు ప్రసాదరాజు, తదితరులు శుభాభినందనలు తెలిపారు.

ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించండి

విశాలాంధ్ర - కరప : ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించాలని ఎంఈఓ కెబి కృష్ణవేణి తల్లితండ్రులను కోరారు. కరప మండలం నడకుదురు గ్రామంలో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించి, ప్రోత్సహించాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లలు తల్లిదండ్రులను కోరారు. సత్యనారాయణ, అంగన్వాడి వర్కర్స్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు సిఆర్పిలు పాల్గొన్నారు.

జన సైనికుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - గండేపల్లి : ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా మురారి జనసైనికులు గండేపల్లి మండలం మురారిలో నియోజకవర్గ జనసైనికులకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి అనంతరం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల పాటు ఎన్నో కష్టాలు పడి, అవమానాలు దిగమింగుకొని, పార్టీని, నాయకులను బలోపేతం చేసి పోటీ చేసిన 21 స్థానాల్లో 21 మంది ఎమ్మెల్యేలను, ఇద్దరు ఎంపీలను గెలిపించుకుని, కేంద్ర స్థాయిలో ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఏకైక నేత పవన్ కళ్యాణ్ అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తారని అన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు అంశాలపై తొలి సంతకం చేయడం హర్షనీ యమని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు, బుదిరెడ్డి శ్రీనివాస్, వులిసి ఐరాజు, గోకేడ ప్రసాద్, మేక వీరబాబు, నల్లల శివ, దీపు, నరేష్, కుంచే కోటి, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు కొండబాబు జన్మదిన వేడు కలను గాంధీనగర్ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహిం చారు. వార్డు ఇంచార్జ్ జొన్నా డ వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో సిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం వీరు, స్థానిక వైద్యుడు డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, పులుపుకూర శ్రీనివాస్ పాల్గొని వృద్ధుల సమక్షంలో కేకు కట్ చేసి శాసన సభ్యులు కొండబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం వృద్ధులకు కేకుతోపాటు పళ్ళు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికవార్డుకు చెందిన టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఖండవల్లి విగ్రహం ధ్వంసం కేసులో మతాలకు, పార్టీలకు సంబంధం లేదు : డీఎస్పీ

విశాలాంధ్ర - పెరవలి : తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం కావాలని ఎవరు ధ్వంసం చేయలేదని, మార్కెట్ కమిటీ వారు స్వంతంగా విగ్రహం తరలించడం నేరం కావున కేసు కట్టామని, ఈ విగ్రహం కేసులో కులాలకు మతాలకు పార్టీలకు ఎటువంటి సంబంధం లేదని, విగ్రహం పెట్టిన వాళ్ళు తీసేసిన వాళ్ళు హిందువులే అని కొవ్వూరు డీఎస్పి శ్రీనివాస్ మూర్తి అన్నారు. పెరవలి పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మే 10వ తేదీ తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఖండవల్లి జాతీయ రహదారి ప్రక్కన ఉన్న కనకదుర్గమ్మ గుడి ప్రక్కన గుడికి సంబంధించిన మార్కెట్ యార్డ్ స్థలంలో ఎటువంటి గుడి కమిటీ వారి అంగీకారం కానీ లేదా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ప్రభుత్వ అనుమతి కానీ లేకుండా ఖండవల్లి గ్రామానికి చెందిన ఆనందం వీర గణపతి కూనపురెడ్డి పెద్దకాపు కౌలూరి ఉమామహేశ్వరరావు మరియు మరి కొంతమంది కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేసి ఉన్నారన్నారు. దీనిపై ఖండవల్లి విఆర్వో ,పంచాయతీ కార్యదర్శుల ఫిర్యాదు మేరకు మే 10వ తేదీ న పై ముగ్గురు మీద మరియు మరి కొంతమంది మీద పెరవలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. తర్వాత సదరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం పెట్టిన విషయంపై కనకదుర్గమ్మ గుడి కమిటీ సభ్యులు కొందరు విగ్రహ ప్రతిష్టాపన పై అభ్యంతరం వ్యక్తం చేసి మార్కెట్ యార్డు వద్ద రైతులకు వ్యాపారం చేసుకోవడానికి ఇబ్బందిగా ఉంటుందని సదరు విగ్రహానికి వేరే చోట స్థలం కొని అక్కడ గుడి కట్టించి విగ్రహం అక్కడ పెడదామని గుడి కమిటీ సభ్యులు మరియు విగ్రహం పెట్టినవారు కలిసి రెండుసార్లు సమావేశం నిర్వహించగా సదరు విషయం పరిష్కారం అవ్వలేదు అన్నారు. దీనితో మరోసారి సమావేశం నిర్వహించి ఈ సమస్య పరిష్కరించుకుందామని ఇరు వర్గాల వారు నిర్ణయించుకోవడం జరిగిందని. ఇది ఇలా ఉండగా జూన్ 23వ తేదీ రాత్రి 11 గంటల 30 నిమిషాలు తర్వాత కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు సదరు స్థలంలోకి ప్రవేశించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాన్ని తీసి ఖండవల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్దకు తెచ్చి పెట్టినట్టు సదరు విగ్రహం తరలించి క్రమంలో విగ్రహం కొంత భాగం విరిగినట్లుగా ఆ విగ్రహం పెట్టిన ఆనందం వీర గణపతి వగైరాలు పెరవల్ పోలీస్ స్టేషన్ నందు సదరు విషయంపై రిపోర్ట్ ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగిందని సదరు రెండు కేసులను కూలంకషంగా దర్యాప్తు చేసి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీకే శ్రీనివాస్ మూర్తి తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో ఎవరైతే శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారో వారిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయి అన్నారు త్వరలోనే గ్రామంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించి గ్రామాన్ని పరిరక్షించడం జరుగుతుంది అన్నారు అప్పటివరకు అక్కడ పోలీస్ పికెట్టు ఏర్పాటు చేస్తాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి జానకిరామయ్య పెరవలి ఎస్సై ఏజిఎస్ మూర్తి ఉండ్రాజవరం ఎస్సై వి అప్పలరాజు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా పారిశుధ్య వారోత్సవాలు

విశాలాంధ్ర - రాజానగరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పారిశుధ్య వారోత్సవాలను రాజానగరం మండలంలో తూతూ మంత్రంగా మంగళవారం ప్రారంభించారు.జిల్లా కలెక్టర్, నియోజకవర్గ శాసనసభ్యులు ఆదేశాలను మండల అధికారులు బేఖాతరు చేస్తున్నారని పలువురు ఆరోపించారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని మంచినీటి ట్యాంకులను శుభ్రపరచడం, మంచినీటి ట్యాంకులు వద్ద క్లోరినేషన్ చేయడం,స్కూల్స్ అంగన్వాడీ కేంద్రాలు త్రాగునీటినీ పరీక్షించడం,గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం,డ్రెయిన్స్ శుభ్రపరచడం, ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించి ప్రజారోగ్యం పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత సంబధిత అధికారులు పై ఉంది.అయితే తమకు ఏమి పట్టనట్టుగా అధికారులు వ్యవహరిస్తూ సచివాలయం ఉద్యోగులకి,పారిశుధ్య సిబ్బందికి అప్పగించి చేతులు దులుపుకుంటున్నరని పలువురు వాపోతున్నారు. దీనిలో భాగంగా తొలిరోజు రాజానగరం, నరేంద్రపురం, సీతారామపురం, చక్రద్వారబంధం,దివాన్ చెరువు తదితర గ్రామాల్లో నిర్వహించిన పారిశుధ్య వారోత్సవ కార్యక్రమాలను మామ అనిపించారు అనే ఆరోపణలు వెల్లువెత్తాయి

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే దాట్ల చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - కాట్రేనికోన : మండలంలోని గెద్దనపల్లి పంచాయతీ దగ్గర మంగళవారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మాగాపు నాగరాజు, చింతా లోవరాజు కుటుంబాలకు ఐదు లక్షలు రూపాయలు చప్పున చెక్కులును ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల బుచ్చిరాజు పంపిణీ చేశారు. అమలాపురం ఆర్డీవో సమక్షంలో పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెద్దనపల్లి సర్పంచ్ దంతులూరి సీతారామకృష్ణంరాజు, కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, కాట్రేనికోన మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంట్రు సుధీర్, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కాశి నరేష్ బాబు, సత్తాల ప్రసాద్, పిన్నమరాజు రంగరాజు, దందు వాసు, మాజీ ఎంపీటీసి కముజు లక్ష్మీరమణారావు, గిడ్డి నాగరాజు,రేవు రమేష్, మాదే యోగేశ్వరి పాల్గొన్నారు.

25వ రోజు జీడిపిక్కల కార్మికుల ఆందోళన

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని చిన్నింపేట జీడీ పిక్కల పరిశ్రమలో అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని చేపట్టిన ఆందోళన మంగళవారంకి 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు రొంగల ఈశ్వరరావు మాట్లడుతూ యాజమాన్యం కనీసం కార్మికులతో మాట్లాడడానికి సిద్ధపడకపోవడం అన్యాయమన్నారు. పనిచేయించుకుని ఇప్పుడు వారిని సంబంధం లేని వ్యక్తులుగా చూడడం సరికాదని వారన్నారు. తక్షణమే కార్మికులను పరిశ్రమలోకి తీసుకుని ప్రొడక్షన్ పెంచి పని కల్పించాలని వారు అన్నారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని కార్మికులకు అండగా నిలవాలని కోరారు. ఇప్పటి వరకు కార్మికుల చేత పని భారం పెంచి లాభాలు సంపాదించిన యాజమాన్యం ఇప్పుడు కార్మికులంటేనే దూరంగా పెట్టే పరిస్థితి కార్మిక చట్టాలకు వ్యతిరేకించడమే అన్నారు. అందరికీ ఉపాధి కాపాడాలని, కార్మిక చట్టాలు ఈ పరిశ్రమలో అమలు చేసేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సాల్మన్ రాజు, బి నాని, ఎన్ సుబ్బారావు, బి అప్పారావు, వై చిన్ని, వి సతీష్, ఏ కుమారి, ఏ రత్నం, ఎం ప్రియాంక, సూర్యావతి, గౌరీ, దుర్గా పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌కు వరి విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రైతులకు ఖరీఫ్ సీజన్లో నాటుకునేందుకు నాణ్యమైన వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని ఏలేశ్వరం మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి జ్యోతి తెలిపారు. మండలంలోని ఏలేశ్వరం అర్బన్, సి మరాయవరం, రమణయ్యపేట, మర్రివీడు, జె అన్నవరం, తూర్పు లక్ష్మీపురం, తిరుమాలి, ఎర్రవరం1, 2, పెద్దనాపల్లి-1, 2 రైతు భరోసా కేంద్రాలలో ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాలను అనుసరించి ఈ ఖరీఫ్ 2024 సీజన్‌కు గాను వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఒక కేజీ వరి విత్తనాలకి రూ.5/-సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందించడం జరుగుతుందని, రైతులు విత్తనాలను ఎక్కడ కొనుగోలు చేసిన మొదటిగా మొలక శాతంను పరీక్షించుకోవాలని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు తమ గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి తీసుకోవచ్చని తెలిపారు. విత్తనాలు నారు పోసుకునే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని విత్తన శుద్ధి మందులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, పలివెల శ్రీనివాసు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ నాయకులు రైతు భరోసా కేంద్ర సిబ్బంది మరియు అధిక మొత్తంలో రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గండేపల్లి : వర్షాకాలంలో వచ్చు అంటువ్యాధులు ప్రబలకుండా మరియు దోమ సంబంధిత సీజనల్ వ్యాధులు మొదలగునవి గ్రామాలలో ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కెవి నరేష్ సూచించారు. డాక్టర్ కెవి నరేష్ మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు మరియు సీజనల్ వ్యాధులు వచ్చు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ గృహ పరిసరాల శుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాలు గ్రామ ప్రజలందరూ పాటించాలి. ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని లేదా క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే త్రాగాలి. నిలువ ఉంచిన మాంసం, చేపలు ఇతర ఆహార పదార్థాలు తినరాదు. ముఖ్యంగా అంటు వ్యాధులు ప్రబలినప్పుడు నిలువుంచిన ఆహారం తినరాదు. మరియు ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలి. ఆహారంపై ఎల్లప్పుడూ మూతలు పెట్టి ఉంచాలి. దోమకాటు నుండి రక్షణ కొరకు దోమతెరలు వాడాలి. లెట్రిన్ గొట్టాలకు నెట్ విధిగా కట్టు కోవాలి. బహిరంగ మలవిసర్జన చేయరాదు. మల, మూత్ర విసర్జన చేసిన తర్వాత భోజనానికి ముందు విధిగా చేతులను ఆరోగ్య సిబ్బంది తెలియపరచిన విధంగా శుభ్రపరచుకోవాలి. వాంతులు, విరోచనాలు అయితే వెంటనే ఆరోగ్య కార్యకర్త లేదా ఆశా కార్యకర్తకు తెలియపరచాలి. విరోచనాలు అయినప్పుడు విరోచనం అయిన ప్రతిసారి ఓఆర్ఎస్ ద్రావణం తాగాలి. లేదా కొబ్బరి నీరు, గంజి లేదా పంచదార, ఉప్పు కలిపిన నీరు తప్పనిసరిగా తాగాలి. ఆరోగ్య సిబ్బంది ఇచ్చిన జింక్ మాత్రలు కూడా విధిగా వేసుకోవాలి తద్వారా ఇమ్యూనిటీ పెరుగుట శ్వాసకోశవ్యాధులు రాకుండా అరికట్టబడును. ప్రతి శుక్రవారం ఇంటిలో ఉన్న నీటి నిల్వలు ఇంటి బయట ఉన్న నీటి నిల్వలు పూర్తిగా ఖాళీ చేసి ఆరబెట్టి మరలా నీటిని నింపుకోవలెను. తద్వారా దోమల వల్ల వచ్చే డెంగ్యూ, చికెన్ గున్యా మొదలగు అంటు వ్యాధులను అరికట్టవచ్చు. తప్పనిసరిగా ఫ్రైడే డ్రైడే ప్రతి ఇంటి వారు పాటించాలి. ఈ జాగ్రత్తలను తీసుకొనుట ద్వారా వ్యాధి యొక్క తీవ్రత తగ్గించుట మరియు సమాజంలో ఎక్కువగా ప్రబలకుండా అరికట్టవచ్చునని వైద్యాధికారి డాక్టర్ కెవి నరేష్ తెలియజేశారు.

మెరుగైన వైద్యం అందించడమే మా సంకల్పం

- ప్రతి 15 రోజులకు ఆసుపత్రిని తనిఖీ చేస్తాం
- దాతల సహకారంతో ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరుస్తాం
- సిబ్బందిని నియమించాలని మంత్రిని కోరాం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాజమండ్రి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్యం అందుతుందని ప్రజలకు చాలా నమ్మకం ఉందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆసుపత్రిలో నెలకొన్న చిన్నపాటి లోపాలను సరి చేసి రోగులకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఆయన కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. వివిధ విభాగాలను తనిఖీ చేసి లోటుపాట్లను ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇక్కడ కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. దాని అనుగుణంగానే రాజమండ్రి చుట్టు పక్కల ప్రాంతాల నుంచి నిత్యం వేల సంఖ్యలో వైద్యం కోసం ఈ ఆసుపత్రికి వస్తుంటారని అన్నారు. అయితే కొన్ని జాప్యాలు ఉన్నాయన్నారు. తాము చేసిన పరిశీలనలో కనిపించిన ఆ జాప్యాలను సూపరింటెండెంట్ దృష్టిలో ఉంచామన్నారు. ఓపీ విషయంలో సర్వర్ లోపం కారణంగా కొద్దిగా జాప్యం జరుగుతోందని దానిని కూడా సరి చేసే ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. సర్వర్ పని చేయని పక్షంలో మాన్యువల్‌గా ఓపీ ఇస్తున్నారన్నారు. గతంలో మందుల కొరత ఉందని, అయితే అది సరి అయ్యిందని సూపరింటెండెంట్ తమ దృష్టికి తీసుకువచ్చా రన్నారు. టెస్టింగ్ ఎక్విప్ మెంట్ రిక్వైర్‌మెంట్ ఉన్న నేపథ్యంలో ఏపీ పేపరు మిల్లు వారికి అర్జీ పెట్టి సిఎస్ఆర్ ఫండ్స్ తీసుకువచ్చి వాటిని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యం కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యతను తాము ఎన్నికల నేపథ్యంలో ప్రకటించిన ఆరోగ్యకరమైన రాజమండ్రికి కోసం తాము నిరంతరం కృషి చేస్తామన్నారు. ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి వాటిని అందుబాటు లోకి తీసుకువచ్చేలా చూస్తామన్నారు.

ప్రతి 15 రోజులకు ఒకసారి ఆసుపత్రిని తనిఖీ చేస్తాం : తాము ఇక్కడితో ఆగకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆసుపత్రిని తనిఖీ చేస్తామన్నారు. రోగులకు అందుతున్న వైద్యం విషయంలో వారినే సమస్యలు అడిగి తెలుసుకుంటామన్నారు. వైద్యులు అందిస్తున్న వైద్యం తీరు, మందులు ఇతర సౌకర్యాల పట్ల ప్రజలు చెప్పిన దానిపై తమ పరిధిలో జరిగితే వెంటనే పరిష్కరిస్తామని, లేదా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఆరోగ్యకర రాజమండ్రిలో భాగంగా మొదటి అడుగుగా నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామన్నారు. తరువాత ప్రజలకు అత్యవసరమైన వైద్యంపై దృష్టి పెట్టామన్నారు. ఆసుపత్రి స్కానింగ్ మెషిన్లను కూడా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తమ ఎన్డీయే కూటమి సంకల్పం కూడా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమేనని అన్నారు.

సిబ్బందిని నియమించాలి : ఆసుపత్రి అవసరాలకు తగ్గట్టుగా సిబ్బంది లేరని, ఆ విషయాన్ని వైద్య శాఖ మంత్రి వారి దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. వెంటనే స్పందించిన మంత్రి అందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఆర్థిక పరమైన అంశాలను కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్ళామని, ఎమర్జెన్సీ బేసెస్ కింద ఒకటి, రెగ్యులర్ బేసెస్ కింద నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. అలాగే ఎఎన్ఎంలుగా రెండేళ్ల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని రిలీవ్ చేయాల్సి ఉందని, అయితే జీవోలు ఇచ్చి వారిని ఇంకా ఆసుపత్రిలో ఉంచుతున్నారని, ఈ విషయంపై తమ సమస్యను పరిష్కరించాలని ఎఎన్ఎంలుగా శిక్షణ పూర్తి చేసుకున్న వారు విన్నవించగా ఆ విషయాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారని తెలిపారు. ఏ ఏమైనా ఈ ప్రభుత్వం ప్రజల విశ్వాసం, నమ్మకంతో ఏర్పడిరదని, వారి నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయకుండా మంచి పాలన అందిస్తుందన్నారు.